క్లుప్తంగా

23న సిద్ధ రామేశ్వర స్వామి రథోత్సవం



చిన్నహోత్తూరులో వెలసిన సిద్ధరామేశ్వరస్వామి

ఆస్పరి: మండలంలోని చిన్నహోత్తూరులో వెలసిన సిద్ధ రామేశ్వర స్వామి, బనవనూరులో సుంకులమ్మవ్వ రథోత్సవం ఈనెల 23న నిర్వహించనున్నట్లు సర్పంచులు పెద్దరెడ్డి, హరిక్రిష్ణ తెలి పారు. శనివారం వారు మాట్లాడుతూ ఆలయా ల్లో సుంకులమ్మవ్వ, స్వామి వారికి గంగ, ఆకు పూజ, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమా ల అనంతరం రథోత్సవం ఉంటుందన్నారు.

మహిమాన్వితుడు అవధూత పక్కీరప్ప తాత

- రేపటి నుంచి ఉత్సవాలు ప్రారంభం
- 23న రథోత్సవం



మూల విరాట్ పక్కీరప్ప స్వామి

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో వెలసిన అవధూత పక్కీరప్ప స్వామి మహిమాన్వితుడని భక్తుల నమ్మకం. గ్రామంలో తమ ఇలవేల్పుగా కొల్చుకుంటూ పూజలు నిర్వహిస్తారు. స్వామి వారి ఉత్సవాలు ఈ నెల 22 నుంచి 24 తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 22న స్వామి వారి ఉత్సవమూర్తిని గ్రామంలో ఊరేగింపు, 23న రథోత్సవం, 24 పారువేట ఉత్సవాలు ఉంటాయన్నారు.

గడ్డివాములు దగ్ధం



మంటలకు దగ్ధమవుతున్న గడ్డివాములు

మద్దికెర: మండల కేంద్రానికి చెందిన రైతులు వీరేష్, సుధాకర్‌ల రెండు గడ్డివాములు శనివారం తెల్లవారుజామున మంటలకు దగ్ధమయ్యాయి. కొత్తపల్లి రహదారిలో ఉన్న వాముదొడ్డిలో ఏడు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని రైతులు నిల్వ ఉంచుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు వాములుకు నిప్పు పెట్టినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ఆలూరు రూరల్/ఎమ్మిగనూరురూరల్: అగ్నిమాపక వారోత్సవాలు శనివారం నాటితో ముగిశాయని ఆలూరు, ఎమ్మిగనూరు ఫైర్ ఆఫీసర్లు ఖాద్రీ, రామాంజనేయులు తెలిపారు. శనివారం ఆలూరు, ఎమ్మిగనూరు ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొన్నారు. వారికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు ఆర్పే విధానాలను చూపించారు.


స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



సాయుధ కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న సీఐ, ఎస్ఐ

వెల్దుర్తి(కృష్ణగిరి): ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని వెల్దుర్తి సీఐ సురేశ్‌కుమార్ రెడ్డి, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు సూచించారు. శనివారం వారు కేంద్ర సాయుధ బలగాలతో రత్నపల్లె, గోవర్ధనగిరి, బోగోలు, లక్ష్మీనగరం గ్రామాల్లో కవాతు నిర్వహించారు. గ్రామస్తులను సమావేశపరిచి గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు.

పిడుగుపాటుకు కాడెద్దుల మృతి



మృతిచెందిన కాడెద్దుల వద్ద రైతు, వీఆర్ఓ

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని లింగాలపల్లె గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి పిడుగుపాటుకు కాడెద్దులు మృతి చెందాయి. బాధిత రైతు పింజరి బాషా తమ కాడెద్దులను ఆరుబయట కట్టివేసి నిద్రించారు. రాత్రి ఉరుములు, మెరుపులతో పాటు పిడుగు పడింది. ఈ ఘటనలో కాడెద్దులు మృతిచెందాయి. విషయం తెలుసుకున్న వీఆర్ఓ ఎల్లకృష్ణ శనివారం ఉదయం ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. జీవనాధారమైన కాడెద్దుల మృతితో రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధిత రైతు వాపోయాడు.

వలంటీర్ల రాజీనామా

హాలహర్వి: మండల పరిధిలోని ఆరుగురు వలంటీర్లు రాజీనామాలు చేశారు. చింతకుంట గ్రామానికి చెందిన ముగ్గురు, హాలహర్వికి చెందిన ఇద్దరు, గూళ్యం, బాపురం గ్రామాలకు చెందిన ఒక్కొక్కరు వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేశారు.

అన్ని వర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక



16వ వార్డులో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మహిళను కోరుతున్న బుట్టా రేణుక

ఎమ్మిగనూరుటౌన్: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక అన్నారు. శనివారం పట్టణంలోని 16వ వార్డులో కౌన్సిలర్ వాహిద్, రాష్ట్ర వీరశైవలింగాయత్, కుర్ణిక రికల, శాప్‌నెట్ వర్క్ కార్పొరేషన్ల చైర్మన్లు రుద్రగౌడ్, బుట్టా శారదమ్మ, మాచాని వెంకటేష్‌లతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి కుటుంబాన్ని కలిసి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దని సూచించారు. జగనన్న పాలనలో అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల వద్దకే సంక్షేమ ఫలాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఉపాధ్యక్షుడు రియాజ్‌అహమ్మద్, పార్టీ నాయకులు బజారిరెడ్డి, సుకూర్, హాజీ వహబ్, ఆబిద్, గోవిందు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ అబ్రార్, మున్సిపల్ కౌన్సిలర్లు కేశవరెడ్డి, ఇషాక్, రాజారత్నం, డిష్ రఫీక్, మాజీ కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి, ఫయాజ్, ఉబేద్, కలాం పాల్గొన్నారు.

14వ వార్డులో ..

14వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఖాశింబేగ్‌తో కలిసి బుట్టా రేణుక ఇంటింటి ప్రచారం చేశారు. సీఎం జగనన్న పాలనలో మంచి జరిగి ఉంటే మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తెచ్చుకునేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు.



కనకవీడు పేటలో ప్రచారం చేస్తున్న బుట్టా ప్రతుల్

నందవరం: మండలంలోని కనకవీడు పేట, ధర్మవరం గ్రామాల్లో బుట్టు రేణుకను గెలిపించాలని ఆమె తనయుడు ప్రతుల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అవినీతికి తావులేకుండా జగనన్న ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిందని, మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆయన ప్రజలకు సూచించారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు శివారెడ్డి గౌడ్, నాయకులు రామకోటేశ్వరరెడ్డి, విరుపాక్షిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, డీలర్ ఈరన్న, హనుమంతు, రాముడు, రాఘవరెడ్డి, సుధాకర్, వెంకటేష్, జయన్న, వెంకటేష్, రామలింగస్వామి పాల్గొన్నారు.

గోనెగండ్ల: మండలంలోని గంజిహళ్లి, బైలుప్పల, కులుమాల, అలువాల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వైస్ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, పార్టీ నాయకులు బందెనవాజ్, బజారి, బందెనవాజ్, చికెన్ రాజా, మబువలి, ఉస్మాన్, రఫీ, నదిముల్లా, సత్తార్, నాగేష్ తదితరులు ఐదేళ్లలో జరిగిన మంచిని వివరిస్తూ మరోసారి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



బైలుప్పలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టీడీపీ మాయ మాటలను నమ్మొద్దు



టి.గోకులపాడు గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

- పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి

కృష్ణగిరి: మాయమాటలు చెప్పే టీడీపీ నాయకులను నమ్మవద్దని వైఎస్సార్‌సీపీ పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని టి గోకులపాడు గ్రామంలో సాయంత్రం ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కేశ సుభాషిణి, పార్టీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ప్రతి గడపకు వెళ్లి ఐదేళ్లలో తమ పాలన గురించి, అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. టి.గోకులపాడు బ్రిడ్జ్ సమస్య పరిష్కారానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రూ.8కోట్లు మంజూరు చేయడంతో భూమి పూజ చేశామన్నారు. మరోసారి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బ్రిడ్జ్ పనులు వేగవంతంగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో విధ్వంసరమైన అవినీతి చోటుచేసుకుందన్నారు. టీడీపీ మోసాలను తిప్పికొట్టాలంటే ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా, బీవై రామయ్యను ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాదవరావ్, రాజారెడ్డి, పోతురెడ్డి, మల్లయ్య, పూలరాజు, అల్లిపీర పాల్గొన్నారు.

నేటి ప్రచారం

ఆదివారం ఉదయం తొగర్చేడు గ్రామంలో, సాయంత్రం కృష్ణగిరి మండల కేంద్రంలో కంగాటి శ్రీదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

వైఎస్ జగన్‌తోనే పేదల సంక్షేమం

- ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటెయాలని దివ్యాంగుడిని కోరుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ఎమ్మిగనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే పేదల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అన్నారు. శనివారం గువ్వలదొడ్డి, ఎర్రకోట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యలను గెలిపించాలని ఆయన కోరారు. ఆయా గ్రామాల పెద్దలు, కులసంఘాల నేతలతో చర్చించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. వివిధ పథకాల ద్వారా రూ.650 కోట్లకు పైగా నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు. నాగలదిన్నె బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయటంలో, రూ.57.22కోట్లతో గాజులదిన్నె ప్రాజెక్టు ఆధునీకరణలో సీఎం వైఎస్ జగన్ సాయం మరవలేనిదన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టుకు 3టీఎంసీల హంద్రీ–నీవా నీరు వాడుకునే అవకాశం కల్పించి రైతులకు సాగునీటి కష్టాలు, ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చిన నాయకుడని కొనియాడారు. మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎవరెన్ని ప్రగల్భాలు పలికినా..తప్పుడు ప్రచారాలు చేసినా ఎమ్మిగనూరు మండలం నుంచి బుట్టా రేణుకమ్మకు భారీ మెజార్టీ తీసుకొస్తామని సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే తనయుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ నేతలు, సచివాలయ కన్వీనర్‌లు పాల్గొన్నారు.

జిల్లాలో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు చిట్రా సత్యనారాయణమ్మ



కురుబ కులస్తులతో మాట్లాడుతున్న చిట్రా సత్యనారాయణమ్మ

ఆలూరు: జిల్లాలో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిట్రా సత్యనారాయణమ్మ ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని హులేబీడు గ్రామంలో శనివారం రాత్రి కురుబ కులస్తులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కురుబ కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మాదాసి, మాదారి కురుబ కులస్తులలో ఉన్న ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించేందుకు హామీ ఇచ్చారన్నారు. ఆలూరు నియోజకవర్గంలో కురుబ కులస్తులు టీడీపీ పార్టీకి మద్దతు ఇస్తే నష్టపోతారన్నారు. కర్నూలు ఎంపీ బీవై రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షికి మద్దతు ప్రకటించి గెలిపించాలని కోరారు. ఆమె వెంట గద్దం నాగరాజ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు ఉన్నారు.

'మేమంతా జగనన్న వెంటే'

పత్తికొండ రూరల్: ముస్లింమైనారిటీ సంక్షేమానికి కృషి చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటే తామంతా ఉంటామని మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ హఫీజ్ మహమ్మద్ ఇలియాస్ అన్నారు. శనివారం పత్తికొండలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముస్లింలకు ఎంతో మేలు జరిగిందన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి బాటలోనే నడుస్తూ తండ్రికి తగ్గ తనయుడిలా మైనారిటీల సంక్షేమానికి జగన్ కృషి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవడానికి ముస్లింలందరూ కృషి చేస్తామన్నారు. సమావేశంలో ముస్లింమైనారిటీ నాయకులు హుసేన్, గుండు మహమ్మద్, చాంద్ బాషా, లాలుసాహెబ్, హనీఫ్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం



ఉపాధ్యాయినులతో మాట్లాడుతున్న అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్

నందవరం: క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఏపీ సమగ్రశిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విజయజ్యోతికుమారి సూచించారు. శనివారం నందవరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ముందుగా రికార్డులను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయినులకు సూచించారు. ఆమె వెంట జిల్లా డీసీడీఓ సునిత, ప్రిన్సిపాల్ శైలజ పాల్గొన్నారు.

ఎన్నికల ముందు టీడీపీ చేరికల డ్రామాలు

తుగ్గలి: ఎన్నికల ముందు సొంత పార్టీ కార్యకర్తలకే కండువాలు కప్పి కొత్తగా పార్టీలో చేరినట్లు టీడీపీ డ్రామాలకు తెరలేపిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్‌యాదవ్, లింగనేనిదొడ్డి పార్టీ నాయకుడు గిడ్డయ్య అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాగూ ఓడిపోతామని తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు చేరికల పేరుతో కొత్త నాటకానికి తెరతీశారన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఈ శ్యాంబాబు సమక్షంలో లింగనేనిదొడ్డిలో వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరినట్లు ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. ఒకరిద్దరు నాయకులను మభ్యపెట్టి మారెల్లలో సైతం పెద్ద ఎత్తున పార్టీలో చేరినట్లు ప్రచారం చేసుకోవడం వారి అవివేకమన్నారు. టీడీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా పత్తికొండలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

నేడు మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కృష్ణగిరి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ నిర్మలకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటల్లోపు హాల్‌టికెట్, ఆధార్ కార్డుతో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.

ఆలూరు రూరల్: స్థానిక ఎల్లార్తి రోడ్డులోని మోడల్ స్కూల్‌లో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశపరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ రాఘవరావు తెలిపారు. గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.

వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టండి

- వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షి



హోటల్‌లో వేరుశెనగ విత్తనాలు వేయిస్తున్న విరూపాక్షి



పార్టీలో చేరిన అరికెర గ్రామస్తులతో విరూపాక్షి

ఆలూరు: చంద్రబాబు నాయుడు మాటలు నమ్మొద్దని, మరోసారి వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలనా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షి కోరారు. పార్టీ నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, జెడ్పీటీసీ సభ్యుడు ఏరూరు శేఖర్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ మసాల పద్మజ, సొమ్యారెడ్డి, మండల కన్వీనర్ ఈరన్న తదితరులతో కలిసి ఆయన శనివారం ఆలూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్జీఓస్, కోటవీధి, కొట్టాల గేరి, మెయిన్ బజార్, పాత బస్టాండు, సంత మార్కెట్ తదితర కాలనీలలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. హోటల్, టీ కొట్టు నిర్వాహకులతో ముచ్చటించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించారని, ఇవి కొనసాగాలంటే మరోసారి ఆయనను ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. అందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి తనను ఎమ్మెల్యేగా, బీవీ రామయ్యను ఎంపీగా గెలిపించాలని విరూపాక్షి కోరారు. అంతకు ముందు అరికెర గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు మల్లప్ప, గాదిలింగ, అనిల్‌రెడ్డి, శ్రీరాములు తదితర 150 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఊపిరి ఉన్నంతవరకు వైఎస్సార్‌సీపీలోనే

ఊపిరి ఉన్నంత వరకు వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతానని వైకుంఠం మల్లికార్జునచౌదరి అన్నారు. శుక్రవారం ప్రజాగళంలో చంద్రబాబు నాయుడు.. వైకుంఠం కుటుంబం తనకు బాగా తెలుసని, వారికి కష్టపడే మనస్తత్వం ఉందని ప్రస్తావించడంపై శనివారం వైకుంఠం మల్లికార్జున చౌదరి విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు నమ్మించి మోసం చేసే రకమన్నారు. అందుకే ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరానన్నారు. బుసినే విరూపాక్షి విజయానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనార్దన్‌నాయుడు, ఎంపీపీ రంగమ్మ, మండల కో కన్వీనర్ వీరేష్, ఆలూరు సింగిల్ విండో చైర్ పర్సన్ హనుమంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షిని గెలిపించాలని ఆ పార్టీ మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు కోరారు. శనివారం దేవనకొండలో ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కో కన్వీనర్ కబీర్‌దాసు, నాయకులు చిన్నారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరిస్తా

హొళగుంద: తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షి అన్నారు. శనివారం ఆయన ముద్దటమాగి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎల్లెల్సీ నుంచి ముద్దటమాగి గ్రామం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామానికి చెందిన టీడీపీకి చెందిన 250 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి విరుపాక్షి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ షఫివుల్లా, నాయకులు గాదిలింగ, కాశింగ, ఎల్లార్తి ఎస్కే గిరి, ఈశా, కోగిలతోట శేషప్ప, వెంకటేష్, మల్లికార్జున, రాఘవేంద్ర, హను మప్ప, మల్లయ్య, దుర్గాప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.





వైఎస్సార్‌సీపీలో చేరిన ముద్దటమాగి గ్రామ టీడీపీ నాయకులతో బుసినే విరూపాక్షి, కార్యకర్తలతో బైక్ నడుపుతూ ముద్దటమాగికి ర్యాలీగా వెళ్తున్న విరూపాక్షి

అవి-ఇవి

ఉత్సవాలకు ఆహ్వానం

హాలహర్వి: ఈనెల 24న జరిగే బంగారమ్మదేవి ఉత్సవాలకు హాజరుకావాలని మండలంలోని సిద్ధాపురం గ్రామస్తులు శనివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరూపాక్షిని ఆహ్వానించారు. అంతకుముందు స్వామివార్ల మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దేవనకొండ: మరమ్మతుల కారణంగా మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ఖాజావలి, ఏఈ రవీంద్రకుమార్ శనివారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

మూడోరోజు ఒక నామినేషన్

ఎమ్మిగనూరు టౌన్: నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మూడోరోజు ఎమ్మిగనూరు అసెంబ్లీ ఎమ్మెల్యే స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గవ్వల నారాయణ శనివారం నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి చిరంజీవి తెలిపారు.

ఘనంగా చెన్నకేశవస్వామి కల్యాణం

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని ఎస్ పేరేముల గ్రామంలో శనివారం శ్రీలక్ష్మీభూదేవి చెన్నకేశవస్వామి కల్యాణం కడు రమణీయంగా జరిగింది. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రాంగణంలో స్వామి, అమ్మవార్ల కల్యాణం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కల్యాణాన్ని తిలకించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

నందవరం: మండల పరిధిలోని నాగలదిన్నె పోలీస్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలో కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. 192 జాన్స్ ఒరిజినల్ చాయస్ విక్కీ 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, బైక్‌ను సీజ్ చేసి పెద్దకడబూరు మండలం హెచ్ మురవణి గ్రామానికి చెందిన ముల్లా కరీం బాషా, బోయ నరసింహులుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



చంద్రశేఖర్‌రెడ్డి (ఫైల్)

హొళగుంద: మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి (41) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ షఫివుల్లా, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు కొత్తింటి వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు ప్రహ్లాదరెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు గ్రామానికి చేరుకుని చంద్రశేఖర్ రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

- పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి



ఆలూరులో పోలీసుల బందోబస్తును పరిశీలిస్తున్న పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

ఆలూరు: ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద పోలీసుల బందోబస్తును శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి అభ్యర్థి ప్రచారానికి ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. నామినేషన్ల దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థుల వెంట ఎక్కువ మందిని అనుమతించవద్దని సూచించారు. ఆయన వెంట ఆలూరు, ఆస్పరి, దేవనకొండ సీఐలు బి.వెంకటేశ్వర్లు, హనుమంతప్ప, శ్రీనివాసులు ఉన్నారు.

పరామర్శ

ఎమ్మిగనూరు రూరల్: ఈనెల 18న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక నామినేషన్ కార్యక్రమానికి హాజరై తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా గువ్వలదొడ్డి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త పింజరి దౌలసాహెబ్ ప్రమాదానికిగురై గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి శనివారం గ్రామానికి చేరుకుని బాధితుడిని పరామర్శించారు.